మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 27.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 212 ॥ వెల (Price) రూ.6.50 | విదియ

శనివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-08. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 3-37 వరకు. నక్షత్రం: ఆశ్లేష పగలు 1-01 వరకు. వర్జ్యం: రాత్రి 2-27 నుంచి తెల్లవారుజామున 4-15 వరకు. రాహుకాలం: ఉదయం 9-39 నుంచి ఉదయం 11-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-50 నుంచి ఉదయం 7-35 వరకు. అమృతకాలం: ఉదయం 11-15 నుంచి పగలు 1-01 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**నేలకొండపల్లిలో భక్తరామదాసు విగ్రహం?**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో చెట్టుకింద గుర్తింపు

వెల్లడించిన కొత్త తెలంగాణ చరిత్ర బృందం

> 11



**50 ఫోన్లు.. 12 ల్యాప్‌టాప్స్!**

రష్మిక 'డీప్‌ఫేక్' నిందితుడి పట్టివేతలో పోలీసుల ఆపరేషన్

ఫోరెన్సిక్ విశ్లేషణ తర్వాత ఐపీ అడ్రస్ గుర్తింపు

> 7

# తెలంగాణ హక్కులకు మనమే రక్ష

నాడైనా నేడైనా పోరాడాల్సింది బీఆర్‌ఎస్సే

**నీళ్లు, నిధుల్లో హక్కుల కోసం గళం విప్పండి.. మన రైతులకు అన్యాయం జరగనీయొద్దు**

**పార్లమెంట్ సమావేశాల్లో గట్టిగా పోరాడాలి.. బీఆర్‌ఎస్ ఎంపీలకు కేసీఆర్ దిశా నిర్దేశం**





శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలతోపాటు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు తదితరులు

> తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నదీ జలాల కోసం. వాటిలోనే అన్యాయం జరిగితే ఇక్కడి రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. రాష్ట్ర విభజన చట్టం కాలపరిమితి త్వరలోనే ముగుస్తుంది. ఆ చట్టంలోని అంశాలను మరోసారి పార్లమెంటులో ప్రస్తావించాలి. వాటిని సాధించే ప్రయత్నం చేయాలి. పెండింగ్ హామీలను సాధించేందుకు పోరాడాలి. రాష్ట్రంలో గతంలో ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించింది. ఆయిల్‌పామ్‌కు కనీస మద్దతు ధరను నిర్ణయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి.
>
> **- బీఆర్‌ఎస్ ఎంపీలతో అధినేత కేసీఆర్**

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): తెలంగాణ హక్కులకోసం పోరాడే దళం బీఆర్‌ఎస్ ఒక్కటేనని, రాబోయే పార్లమెంటు సమావేశాల్లో తెలంగాణ హక్కుల సాధన కోసం పార్టీ ఎంపీలు గళం విప్పాలని బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు వారికి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించాలని సూచించారు. నదీ జలాల కేటాయింపులు, ఉమ్మడి ఆస్తుల పంపకాలతోపాటు పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన హామీల సాధనకోసం ఇప్పటికే ఎన్నో పోరాటాలు > 2వ పేజీలో

## మంత్రుల భాషను ప్రజలు గమనిస్తున్నరు

- ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్టే కాంగ్రెస్ నేతల నోటి దురుసు
- హామీలపై అడిగితే ప్రభుత్వ పెద్దలకు అసహనమెందుకు?
- 6 గ్యారెంటీల్లో 13 హామీలు కోడ్‌కు ముందే అమలు చేయాలి
- చేయలేకపోతే హామీలను ఎగవేసినట్టే: మాజీమంత్రి హరీశ్
- కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరిక > 2

● పరాక్రమ ప్రదర్శన



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో శుక్రవారం నిర్వహించిన సైనిక కవాతు ఆకట్టుకున్నది. నారిశక్తి థీమ్‌తో జరిగిన విన్యాసాలు, ఆయుధ సంపత్తి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో కవాతు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

# ఆరు గ్యారెంటీల అమలు వందరోజుల్లో

**ఆ దిశగా కార్యాచరణ ఇప్పటికే మొదలైంది**

**రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం**

**టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలోనే ఉద్యోగాల భర్తీ**


**గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ తమిళిసై**

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందిస్తుందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైందని, మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని చెప్పారు. మిగిలిన గ్యారెంటీలను కూడా వంద రోజుల్లో అమలు చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు > 10వ పేజీలో



## నరమేధం ఆపేయండి

- మానవతా సాయానికి అవకాశమివ్వాలి
- చేపట్టిన చర్యలపై నెలలో వివరణ ఇవ్వాలి
- ఇజ్రాయెల్‌కు అంతర్జాతీయ కోర్టు ఆదేశాలు > 12
- మేం పట్టించుకోం: ఇజ్రాయెల్



## సోషల్ మీడియా హానికరం

- పొగాకు, గన్‌కల్చర్‌లా ప్రమాదకరం
- ప్రకటించిన న్యూయార్క్ నగరం
- సామాజిక మాధ్యమాల వాడకంపై మార్గదర్శకాలు > 12

## పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం

- 5% పడిపోయిన ఈపీఎఫ్‌వో కొత్త సబ్‌స్క్రైబర్లు
- గడిచిన రెండేండ్ల వ్యవధిలో ఇదే కనిష్ఠం
- మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల్లో వెల్లడి > 14



## పంటకందని జలం నెర్రెలిచ్చిన పొలం

పదేండ్లపాటు వ్యవసాయం పండుగైన తెలంగాణలో మళ్లీ సమైక్యపాలన నాటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. నెర్రెలిచ్చిన పొలాలు, వట్టిపోయిన చెరువులు క్రమంగా అన్నిజిల్లాల్లోనూ అగుపిస్తున్నాయి. పక్కనున్న ఫొటో జనగామ జిల్లా ఎర్రకుంటతండాలోనిది. 'గతంలో బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా పొలాలకు నీళ్లందేవి. రానివేళ బోర్లయినా ఆదుకునేవి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లొదుల్తలేదు. బోర్లూ వట్టిపోయినయ్. కండ్లముందల పంట ఎండిపోతుంటే చూడలేకపోతున్నం' అని ఆవేదన వ్యక్తంచేశారు రైతు మాలోత్ సక్రు.

# కాలేజీల కాణాచి

## దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ

**ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలు**

**దేశంలో ఎక్కువ కళాశాలలు ఉన్న జిల్లాల్లో హైదరాబాద్‌కు 3, రంగారెడ్డికి 6వ ర్యాంక్**

**మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ప్రతీ పది లక్షల మందికి 29 కాలేజీలే.. యూపీలో 30 మాత్రమే**

**కేంద్ర విద్యాశాఖ తాజా నివేదికలో వెల్లడి**



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

న్యూఢిల్లీ, జనవరి 26: విద్యార్థులకు తగిన సంఖ్యలో కళాశాలలు అందుబాటులో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు > 8వ పేజీలో

### ఉన్నత విద్యలో ఎస్సీ, ఎస్టీల హవా

| 34% | 40% |
|---|---|
| 2017-18లో | 2021-22లో |

- రాష్ట్రంలో ఐదేండ్లలో ఆరు శాతం పెరిగిన ఎన్‌రోల్‌మెంట్ రేషియో > 8
- అన్ని క్యాటగిరీల్లో తెలంగాణే బెటర్
- రాష్ట్రాలవారీగా రాష్ట్రానికి ఐదో స్థానం
- అయిషే 2021-22 నివేదికలో వెల్లడి


## బీజేపీతో టచ్‌లో 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

- బీహార్‌లో రాజకీయ దుమారం
- మరోవైపు ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీతో చేతులు కలిపిన జేడీయూ!
- ముఖ్యమంత్రిగా నితీశ్‌కుమార్ రేపు మళ్లీ ప్రమాణం?
- డిప్యూటీ సీఎంగా బీజేపీ నేత సుశీల్ మోదీకి చాన్స్
- ప్రభుత్వాన్ని కాపాడుకునే ప్రయత్నాల్లో లాలూ యాదవ్
- జీతన్ రాం మాంఝీ పార్టీకి డిప్యూటీ సీఎం పదవి ఆఫర్ > 7

# 'రాడార్'తో మూసీకి మరణశాసనమే



- లో ఫ్రీక్వెన్సీ విధానమే కాలంచెల్లిన సాంకేతికత
- రక్షణ శాఖ కొత్త టెక్నాలజీని వాడుకోవచ్చు కదా?
- ప్రజలు చైతన్యం కావాలి.. భవిష్యత్తును కాపాడుకోవాలి
- పర్యావరణవేత్త ప్రొఫెసర్ డాక్టర్ కే పురుషోత్తంరెడ్డి




> లో ఫ్రీక్వెన్సీ రాడార్‌ను వికారాబాద్ అడవుల్లోనే ఎందుకు పెట్టాలి? ఇదేమన్న వ్యూహాత్మక ప్రాంతమా? భారత దేశంలో దీనికి అనువైన ప్రాంతాలేమీ లేవా? జనావాసాలు లేని ద్వీపాలు దేశంలో అనేకం ఉన్నాయి. అక్కడ పెట్టుకోవచ్చు కదా?. హైదరాబాద్ సమీప అడవుల్లో.. అందునా మూసీ నది దగ్గరే ఎందుకు పెట్టాలి? ప్రకృతిని ధ్వంసం చేయడం మంచిది కాదు. ఇది పబ్లిక్ ఇష్యూ. మూసీని కూడా కాపాడుకోకుంటే ఇక ప్రభుత్వం ఉన్నది దేని కోసం?
>
> **- కే పురుషోత్తంరెడ్డి, పర్యావరణవేత్త**

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వికారాబాద్ అడవుల్లోని దామగుండం వద్ద లో ఫ్రీక్వెన్సీ రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల మూసీ నది అంతర్థానమయ్యే ప్రమాదం ఉన్నదని, రాడార్ కేంద్ర ఏర్పాటు మూసీకి మరణశాసనం అవుతందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ డాక్టర్ కే పురుషోత్తంరెడ్డి అన్నారు. రాష్ట్రంలో కీలక నది అయిన మూసీ జన్మస్థానంలో సుమారు 12 లక్షల వృక్షాలను నరికివేయడం వల్ల అక్కడి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తంచేశారు. జీవజాలం కకావికలమవుతుందని తెలిపారు. లోఫ్రీక్వెన్సీ రాడార్ వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై కూడా అనేక అనుమానాలున్నాయని, అమెరికా వంటి దేశాలు ఈ తరహా టెక్నాలజీ వాడకాన్ని నిలిపివేశాయని > 3వ పేజీలో

# కబ్జా కాండ.. సామాన్యుడిపై బండ

- 20 ఏండ్ల కిందటి జీపీ పర్మిషన్‌తో ప్రభుత్వ భూమికి ఎసరు
- వంద గజాలను 20 లక్షల చొప్పున అమ్ముతున్న అక్రమార్కులు
- తక్కువ ధరకు వస్తున్నాయంటూ కొనుగోలు చేస్తున్న ప్రజలు
- స్థానికుల ఫిర్యాదుతో కబ్జాల పర్వం వెలుగులోకి..
- విచారణ జరిపి ఆక్రమణలు నిజమేనని నిర్ధారించిన తహసీల్దార్
- కూల్చివేతలకు బలగాలతో రక్షణ ఇవ్వాలంటూ పోలీసులకు లేఖ
- బాలాపూర్‌లోని కుర్మల్‌గూడలో ఆలస్యంగా మేల్కొన్న అధికారులు



కుర్మల్‌గూడలో ఆక్రమిత స్థలంలో వెలిసిన నిర్మాణాలు

> ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం ఫలితంగా విలువైన స్థలాలు అక్రమార్కుల పాలవుతున్నాయి. ఆక్రమిత భూములకు తప్పడు దస్తావేజులు సృష్టించి అమ్మకానికి పెడుతున్నారు. ఆలస్యంగా మేల్కొన్న అధికారులు చర్యలకు సిద్ధమవుతుంటే.. భూములు కొన్న సామాన్యుడే సమిధగా మారుతున్నాడు.

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంలోని కుర్మల్‌గూడలో 12-13 ఎకరాల ప్రభుత్వ భూమి కర్పూరంలా కరిగిపోతున్నది. సర్వే నంబర్ 46లో ఉన్న ఈ భూములపై కన్నేసిన అక్రమార్కులు కుర్మల్‌గూడ పంచాయతీ పేరుమీద 20ఏండ్ల కిందటి పర్మిషన్‌ను తెరపైకి తెచ్చి, వాటి ఆధారంగా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారు. వందగజాలకు 20లక్షల వెలకట్టి ప్రభుత్వ భూమిని అమ్మేస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో తహసిల్దార్ విచారణ జరిపారు. అది ముమ్మాటికీ ప్రభుత్వ భూమేనని తేల్చారు. 50వరకు అక్రమ నిర్మాణాలను గుర్తించారు. వాటిని కూల్చేందుకు రక్షణ కల్పించాలంటూ రెవెన్యూ అధికారులు పోలీసులకు లేఖ రాశారు. > 3